# సంఖ్యా కాండము 34వ అధ్యాయము

## వాగ్దాన దేశపు పొలిమేరలు

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు ఇశ్రాయేలీయులతో 2 కనాను దేశమున, అనగా పొలిమేరల
చొప్పున మీరు చీట్లువేసి స్వాస్థ్యముగా పంచుకొను కనానుదేశమున 3 మీరు ప్రవేశించుచుండగా, మీ దక్షిణదిక్కు సీను అరణ్యము
మొదలుకొని ఎదోము సరిహద్దు, అనగా 4 మీ దక్షిణపు సరిహద్దు ఉప్పు సముద్రము యొక్క తూర్పు తీరమువరకు ఉండును. మీ
సరిహద్దు దక్షిణము మొదలుకొని అక్రబ్బీము కనమయొద్ద తిరిగి సీనువరకు వ్యాపించును. అది దక్షిణమునుండి కాదేషు బర్నేయవరకు
వ్యాపించి, అక్కడనుండి హసరద్దారువరకు పోయి, అక్కడనుండి అస్మోను వరకు సాగును. 5 అస్మోనునుండి ఐగుప్తు నదివరకు సరిహద్దు
తిరిగి సముద్రము వరకు వ్యాపించును. 6 పడమటి సరిహద్దు ఏదనగా మహా సముద్రము అదే మీకు పడమటి సరిహద్దుగా నుండును.
మీ ఉత్తర సరిహద్దును మహాసముద్రము యొద్దనుండి హోరు కొండవరకు ఏర్పరచుకొనవలెను. 8 హోరు కొండయొద్దనుండి
హమాతునకు పోవు మార్గము వరకు ఏర్పరచుకొనవలెను. ఆ సరిహద్దు సెదాదు వరకు వ్యాపించును. 9 అక్కడనుండి సరిహద్దు జిప్రోను
వరకు వ్యాపించును, దాని చివర హసరేనానునొద్ద ఉండును. అది మీకు ఉత్తరపు సరిహద్దు. 10 తూర్పు సరిహద్దు హసరేనాను నుండి
షెపామువరకు మీరు ఏర్పరచుకొనవలెను. 11 షెపామునుండి సరిహద్దు అయీనుకు తూర్పున రిబ్లా వరకునుండును. ఆ సరిహద్దు
దిగి తూర్పున కిన్నెరెతు సముద్రమునొద్దను తగిలియుండను. 12 ఆ సరిహద్దు యొర్దాను నదివరకు దిగి ఉప్పు సముద్రము కనుక
వ్యాపించును. ఆ దేశము చుట్టునున్న సరిహద్దుల మధ్యనున్న దేశము మీదై యుండునని వారి కాజ్ఞాపించుము. 13 మోషే ఇశ్రా
యేలీయులతో – మీరు చీట్లచేత పొందబోవుచున్న దేశము ఇది. యెహోవా తొమ్మిది గోత్రములకును అర్ధగోత్రమునకును దీని నియ్య
వలెనని ఆజ్ఞాపించెను; 14 ఏలయనగా తమ తమ పితరుల కుటుంబముల ప్రకారము రూబేనీయులును గాదీయులను తమ తమ
స్వాస్థ్యముల నొందిరి. 15 మనష్షే అర్ధగోత్రపువారును తమ స్వాస్థ్యము నొందిరి. ఆ రెండు గోత్రపువారును అర్ధగోత్రపువారును
సూర్యోదయ దిక్కున,అనగా తూర్పు దిక్కున యెరికోయొద్ద యొర్దాను ఇద్దరిని తమ తమ స్వాస్థ్యములను పొందిరని చెప్పెను. 16 మరియు
యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను17–ఆ దేశమును మీకు స్వాస్థ్యముగాపంచిపెట్టవలసినవారెవనగా,యాజకుడైన ఎలియాజరును
నూను కుమారుడైన యెహోషువయు. 18 మరియు ఆ దేశమును మీకు స్వాస్థ్యముగా పంచిపెట్టుటకు ప్రతి గోత్రములో ఒక్కొక్క
ప్రధానుని ఏర్పరచుకొనవలెను. 19 వారెవరనగా యూదావారి గోత్రములో యెఫున్నె కుమారుడైన కాలేబు. 20 షిమ్యోనీయుల
గోత్రములో అమీహూదు కుమారుడైన షెమూయేలు,21 బెన్యామీనీయులు గోత్రములో కిస్లోను కుమారుడైనఎలీదాదు. 22 దానీయుల
గోత్రములో యొగ్లి కుమారుడైన బుక్కీ ప్రధాని, 23 యోసేపు పుత్రులలో ఏఫోదు కుమారుడైన హన్నీయేలు మనీష్షీయుల గోత్ర ప్రధాని,
24 ఎఫ్రాయిమీయుల గోత్రములో షిప్తాను కుమారుడైన కెమూయేలు ప్రధాని, 25 జెబూలూనీయుల గోత్రములో పర్నాకు కుమారుడైన
ఎలీషాపాను ప్రధాని, 26 ఇశ్శాఖారీయుల గోత్రములో అజాను కుమారుడైన పల్తీయేలు ప్రధాని, 27 ఆషేరీయుల గోత్రములో షెలోమి
కుమారుడైన అహీహూదు ప్రధాని. 28 నఫ్తాలీయుల గోత్రములో అమీనాహూదు కుమారుడైన పెదహేలు ప్రధాని. 29 కనాను
దేశములో ఇశ్రాయేలీయులకు వారి వారి స్వాస్థ్యములను పంచిపెట్టుటకు యెహోవా ఆజ్ఞాపించినవారు వీరే

**Numbers 34** : ***The bounds of the promised land.*** 34:1 And the LORD spake unto Moses, saying, 34:2 Command the children of Israel, and say unto them, When ye come into the land of Canaan; (this is the land that shall fall unto you for an inheritance, *even* the land of Canaan with the coasts thereof:) 34:3 Then your south quarter shall be from the wilderness of Zin along by the coast of Edom, and your south border shall be the outmost coast of the salt sea eastward: 34:4 And your border shall turn from the south to the ascent of Akrabbim, and pass on to Zin: and the going forth thereof shall be from the south to Kadesh-barnea, and shall go on to Hazar-addar, and pass on to Azmon: 34:5 And the border shall fetch a compass from Azmon unto the river of Egypt, and the goings out of it shall be at the sea. 34:6 And *as for* the western border, ye shall even have the great sea for a border: this shall be your west border. 34:7 And this shall be your north border: from the great sea ye shall point out for you mount Hor: 34:8 From mount Hor ye shall point out *your border* unto the entrance of Hamath; and the goings forth of the border shall be to Zedad: 34:9 And the border shall go on to Ziphron, and the goings out of it shall be at Hazar- enan: this shall be your north border. 34:10 And ye shall point out your east border from Hazar-enan to Shepham: 34:11 And the coast shall go down from Shepham to Riblah, on the east side of Ain; and the border shall descend, and shall reach unto the side of the sea of Chinnereth eastward: 34:12 And the border shall go down to Jordan, and the goings out of it shall be at the salt sea: this shall be your land with the coasts thereof round about. 34:13 And Moses commanded the children of Israel, saying, This *is* the land which ye shall inherit by lot, which the LORD commanded to give unto the nine tribes, and to the half tribe: 34:14 For the tribe of the children of Reuben according to the house of their fathers, and the tribe of the children of Gad according to the house of their fathers, have received *their inheritance;* and half the tribe of Manasseh have received their inheritance: 34:15 The two tribes and the half tribe have received their inheritance on this side Jordan *near* Jericho eastward, toward the sunrising. 34:16 And

the LORD spake unto Moses, saying, 34:17 These *are* the names of the men which shall divide the land unto you: Eleazar the
priest, and Joshua the son of Nun. 34:18 And ye shall take one prince of every tribe, to divide the land by inheritance. 34:19 And
the names of the men *are* these: Of the tribe of Judah, Caleb the son of Jephunneh. 34:20 And of the tribe of the children of
Simeon, Shemuel the son of Ammihud. 34:21 Of the tribe of Benjamin, Elidad the son of Chislon. 34:22 And the prince of the
tribe of the children of Dan, Bukki the son of Jogli. 34:23 The prince of the children of Joseph, for the tribe of the children of
Manasseh, Hanniel the son of Ephod. 34:24 And the prince of the tribe of the children of Ephraim, Kemuel the son of Shiphtan.
34:25 And the prince of the tribe of the children of Zebulun, Elizaphan the son of Parnach. 34:26 And the prince of the tribe of
the children of Issachar, Paltiel the son of Azzan. 34:27 And the prince of the tribe of the children of Asher, Ahihud the son of
Shelomi. 34:28 And the prince of the tribe of the children of Naphtali, Pedahel the son of Ammihud. 34:29 These *are they* whom
the LORD commanded to divide the inheritance unto the children of Israel in the land of Canaan.